# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 27.09.2025 | 24 క్యారెట్లు 11,48,800 | కిలో వెండి 1,53,000 | 23 °C | సంపుటి:3 | సంచిక:271

www.vishalabharati.com


## తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

- ప్రస్తుత డీజీపీ పదవీకాలం ముగిసింది
- కొత్త డీజీపీ నియమితులయ్యారు
- శివధర్‌రెడ్డి తదుపరి డీజీపీగా
- అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నారు
- సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా
- శివధర్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా
- ఎల్ఎల్‌బి డిగ్రీని పూర్తి చేశారు

2

తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ జితేందర్ సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ప్రభుత్వం తదుపరి డీజీపీకి ఎంపిక చేసింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి బి శివధర్‌రెడ్డిని రాష్ట్ర తదుపరి డీజీపీగా నియమించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శివధర్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నారు.






## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎన్నికలకు మార్గం సుగమం
- అధికార కాంగ్రెస్ పార్టీ పట్టుదల
- బీసీ జీవో నంబర్ 9ని విడుదల
- డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు
- సెప్టెంబరు నెలాఖరులో ఎన్నికలు
- సీఎం మంత్రులతో చర్చించారు

2




తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సై అంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అధికార కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమశాఖ జీవో నంబర్ 9ని విడుదల చేసింది.



## కారు తెచ్చిన తంటా

- రాష్ట్రంలో లగ్జరీ కార్లను స్మగ్లింగ్ కేసు
- సెకండ్ హ్యాండ్ పేరుతో ప్రభుత్వానికి
- కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేశారు
- బషరత్ ఖాన్ అనే వ్యక్తి ఇళ్లలో సోదాలు
- 'కార్ లాంజ్' పేరుతో షోరూమ్
- కేటీఆర్ కంపెనీ ద్వారా రిజిస్టర్ నంబర్
- రాజకీయ వ్యభిచారం మానుకోవాలి



లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేసి సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మి ప్రభుత్వానికి కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేశారన్న కేసులో కార్ల డీలర్‌గా ఉన్న బషరత్ ఖాన్ అనే వ్యక్తి ఇళ్లు,కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లో 'కార్ లాంజ్' పేరుతో సెకండ్ హ్యాండ్ కార్ల షోరూమ్ నిర్వహిస్తున్న బషరత్ ఖాన్.. మే 2025లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (DRI) అరెస్టు చేసింది.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అతను USA, జపాన్ నుంచి లగ్జరీ కార్లు రోల్స్ రాయిస్, హమ్మర్ EV, ల్యాండ్ క్రూజర్ వంటివి దుబాయ్, శ్రీలంక రూట్‌లో తీసుకొచ్చి సెకండ్ హ్యాండ్ కార్లుగా చూపి..

మిగతా 2లో

## ఎన్నికలే ఎజెండా

- పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశానిర్దేశం
- స్థానిక సంస్థలపై సుదీర్ఘ చర్చ
- కేటీఆర్,హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్
- సర్కారును ఎండగట్టాలని ఆదేశం
- ప్రతిష్టాత్మకంగా పోటీ జరిగే అవకాశం
- ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

హైదరాబాద్‌లోని కీలక నియోజకవర్గం జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి త్వరలోనే ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యలో తాజాగా తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనంతరం పార్టీ కీలక నాయకులు, మాజీ మంత్రులతో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి? జూబ్లీహిల్స్‌లో ఎలా విజయం దక్కించుకోవాలి? ఎవరెవరిని మచ్చిక చేసుకోవాలి? ముఖ్యంగా అధికార పార్టీ కాంగ్రెస్‌ను ఎలా నిలువరించాలన్న అంశంపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ సహా పార్టీ కీలక నాయకులు హాజరయ్యారు. ఉప ఎన్నికే అయినా చాలా ప్రతిష్టాత్మకంగా పోటీ జరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. దీనిపై కేసీఆర్

మిగతా 2లో



## పార్టీ కంటే రైతులే ముఖ్యం

- ఎమ్మెల్యే కోమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మంత్రి పదవి రాలేదని తీవ్ర అసంతృప్తి
- ఆర్ఆర్ఆర్ బాధితులతో కలిశారు
- రైతుల కోసం కొట్లాడతాను
- న్యాయం కోసం సీఎంని కలుస్తా
- దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ మార్చారు
- దివీస్ కంపెనీకి లాభం చేకూరేలా

2

## బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీత

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక
- త్వరలో నోటిఫికేషన్ విడుదల
- ప్రధాన రాజకీయ పార్టీలు పావులు
- బీఆర్ఎస్ కూడా గట్టి ప్రయత్నాలు
- ఉప ఎన్నికకు అభ్యర్థిని ప్రకటించింది
- ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి
- తమ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసింది

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు త్వరలో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన రాజకీయ పార్టీలు జూబ్లీహిల్స్ నియోకవర్గంలో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి.



2



## ఏందబ్బీ ఈ రచ్చ..!

- హాట్‌టాపిక్‌గా ఉమ్మడి నల్లగొండ జిల్లా
- కాంగ్రెస్ నేతల మధ్య కొత్త పంచాయతీ
- మదర్ డెయిర్ ఇందుకు కారణం
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందు సామేలు
- బిఆర్ఎస్ పార్టీ తో పొత్తుపెట్టుకున్నారు
- రాజకీయ వ్యభిచారం మానుకోవాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు కాంగ్రెస్ నేతల మధ్య కొత్త పంచాయతీ ప్రారంభమయింది. మదర్ డెయిర్ ఎన్నికలు ఈ పంచాయతీకి కారణం అయ్యాయి. ఆలేరు

మిగతా 2లో

## హైదరాబాద్‌ను ముంచెత్తిన కుండపోత వర్షం

- బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం
- గురువారం అల్పపీడనంగా మారింది
- శుక్రవారం వాయుగుండంగా బలపడింది
- హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది
- శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు
- పలు ప్రాంతాలు జలమయమయ్యాయి
- స్థానికులు తీవ్ర ఇబ్బందులు

2

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా మారింది. ఈ అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా బలపడింది.శనివారం నాటికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరం మీదుగా విదర్భవైపు పయనించే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.ఈ క్రమంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
27.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## నేడే 'స్థానిక' షెడ్యూల్!

**హైదరాబాద్:** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల దిశగా కీలక ముందడుగు పడింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో ఆధారంగా వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తెలియజేయడంతో పాటు వచ్చే 15 నుంచి 18 రోజుల్లో ఈ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కు ప్రభుత్వం లేఖ (కాంకరెన్స్) పంపించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఈసీ శనివారం ఒకేసారి ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల ఏర్పాట్లపై ఎస్ఈసీ కార్యాలయంలో సీఎస్, డీజీపీ, పీఆర్, రెవెన్యూ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కమిషనర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు.

# తెలంగాణ నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రస్తుతం ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నారు. శివధర్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పెద్దతుండ్ల గ్రామం. శివధర్ రెడ్డి విద్యాభ్యాసం హైదరాబాద్‌లో సాగింది. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్‌బి డిగ్రీని పూర్తి చేశారు. కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.ఆ తర్వాత సివిల్స్‌కు ఎంపికై ఐపీఎస్ అయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు. శివధర్ రెడ్డి తన సర్వీసులో పలు జిల్లాల ఎస్పీగా, గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా పనిచేశారు. అలాగే ఎస్ఐబీ చీఫ్, ఏసీబీ అదనపు డైరెక్టర్, ఏసీబీ డైరెక్టర్, విశాఖపట్నం పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి మొట్టమొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు. 2014-2016 వరకు ఆ పదవిలో కొనసాగారు. అదనపు డీజీపీగా ప్రమోషన్ పొందిన ఆయన... పర్సనల్ వింగ్, రైల్వేలు, రోడ్డు సెఫ్టీలో నియమితులయ్యారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియమించారు. 2024 ఆగస్టులో డీజీపీ ర్యాంక్ పదోన్నతి పొందారు. ఆయన ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ హోదాలో తెలంగాణ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. ఇక, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడ శివధర్ రెడ్డి పనిచేశారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్ళ, పోలీసు కాల్పుల్లో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత అప్పటి ప్రభుత్వం హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో అన్ని వర్గాల ప్రజల్లో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థంగా కాపాడారనే పేరు శివధర్ రెడ్డికి ఉంది. శివధర్ రెడ్డి ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్‌గా ఉన్నప్పుడే 2016 నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు. నయీం ఎన్‌కౌంటర్ తర్వాత అతని బాధితులు శివధర్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇక, గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్‌తో వంటి అనేక అవార్డులు శివధర్ రెడ్డి అందుకున్నారు.

# పార్టీ కంటే రైతులే ముఖ్యం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మంత్రి పదవి రాలేదని తీవ్ర అసంతృప్తిలో ఉన్న కోమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన రీజనల్ రింగ్ రోడ్ బాధిత రైతులకు మీ కోసం కొట్లాడుతానని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయడానికి ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రహదారి వెళ్తున్న నియోజకవర్గాల శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రిని కలుస్తామని ప్రకటించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రహదారి నిర్మాణంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ పట్టణం, చౌటుప్పల్, నారాయణ్ పూర్, గట్టుప్పల్, మర్రిగూడెం మండలాలకు చెందిన భూ నిర్వాసితులు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని కలిశారు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ మార్చారని, దివీస్ కంపెనీకి లాభం చేకూరేలా రైతుల పొట్ట కొడుతున్నారని రాజ్ గోపాల్ రెడ్డి కి వారు ఫిర్యాదు చేశారు. భూమి పోతే జీవనమే పోతుందని మాకు న్యాయం చేయాలని భూమికి భూమి ఇవ్వడమే మా నినాదం అని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులకు రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు.

భూమికి రైతుకు మధ్య భావోద్వేగ బంధం ఉంటుందని.. ఇది చాలా సున్నితమైన సమస్య అన్నారు. భూమి కోల్పోతున్న బాధలో మీరు పడుతున్న ఆవేదనకు మీరు చేస్తున్న డిమాండ్లతో నేను ఏకీభవిస్తున్నానని తెలిపారు. పార్టీ కంటే, ప్రభుత్వం కంటే ప్రజలే ముఖ్యం అనే భావనతో ఆలోచన చేస్తున్నానని తెలిపారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయడానికి ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రహదారి వెళ్తున్న నియోజకవర్గాల శాసనసభ్యులతో కూడా మాట్లాడుతున్నానని. ఈ విషయంలో అందరు ఎమ్మెల్యే లు ఆవేదనతో ఉన్నారన్నారు. అధికార పార్టీ లో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన మాట్లాడతానని.. పదవి అంటే కిరీటం కాదు పదవి అంటే బాధ్యత అన్నారు. ధర్మం వైపు న్యాయం వైపు ఉంటాడు రాజ్ గోపాల్ రెడ్డి అని ప్రకటించారు. సగం మునుగోడు నియోజకవర్గం ఆర్ఆర్ఆర్‌లో కలుస్తుంది ..అలైన్ మెంటు మార్చడానికి కారణాలను రైతులకు వివరించి ఒప్పించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మీకు న్యాయం చేసేవారి వైపు, మీకోసం కొట్లాడే వారి వైపు ఉండండి అని కోరారు. 2017 లో శివన్నగూడెం ప్రాజెక్టు ను ప్రారంభించారు... కానీ పరిహారం మాత్రం 2023 లో నేను రాజీనామా చేసిన తరువాత పూర్తి చేశారు .. .. భూ నిర్వాసితులకు ఎన్ని పార్టీలు అయినా ఉండని, మీకు నాయ్యం చేయడానికే ప్రయత్నం చేస్తున్నాన్నారు. ఉత్తర భాగం లోనే అలైన్ మెంట్ విషయంలో తప్పు జరిగింది.. ఇపుడు దక్షిణ భాగంలో కూడా ఆ తప్పు ను కొనసాగిస్తున్నారని.. దానిపై కొట్లాడుతానన్నారు.

# కారు తెచ్చిన తంటా

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి 25 నుంచి 100 కోట్ల పన్ను ఎగ్గొట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. 30కి పైగా కార్లు ఇంపోర్ట్ చేసుకుని వీఐపీలకు అమ్మాడని ఈడీ గుర్తించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబసభ్యుల పేరుతో ఉన్న కంపెనీ ద్వారా రిజిస్టర్ నంబర్ TG09D6666తో ఉన్న ల్యాండ్ క్రూయిజర్‌ను బషరత్ ఖాన్ నుంచి కొనుగోలు చేశారని ఈడీ గుర్తించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బయటపెట్టారు. బషరత్ ఖాన్ ఇంటరోగేషన్‌లో కేటీఆర్ కుటుంబానికి అమ్మిన కార్ల గురించి చెప్పాడని ఆ కార్లను బ్లాక్ మనీతో కొన్నారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ అంశంపై మీడియా సమావేశంలో కేటీఆర్ ను జర్నలిస్టులు ప్రశ్నించారు. కేటీఆర్ ఈ అంశంపై స్పందించారు. తాను తప్పు చేయలేదని.. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని అన్నారు. తాను అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆర్ .. ఎస్ బ్రదర్స్ అంటే .. రేవంత్, సంజయ్ సోదరులు ఎన్ని కుట్రలు చేసిన..తప్పు చేయని తనను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. అయితే ఆ కారును బషరత్ ఖాన్ దగ్గర కొన్నారా లేదా అన్నది మాత్రం కేటీఆర్ చెప్పలేదు. అలాంటి కార్లను దిగుమతి చేసుకోవాలంటే వంద శాతం పన్నులు కట్టాల్సి ఉంటుంది. అంటే రెండు కోట్ల రూపాయలకు రెండు కోట్ల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది .కానీ పన్నులు లేకుండా తీసుకు వచ్చి .. తక్కువ రేటు..సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మేయడం వల్ల ఆ టాక్స్ ను ఎగ్గొట్టవచ్చు. ఇప్పుడు ఈడీ కార్లు అమ్మిన బషరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఆయన వద్ద ఉన్నకారు ఎట్ హెూం హాస్పిటాలిటీ సర్వీసెస్ అనే పేరు మీద రిజిస్టర్ అయి ఉందని ఈడీ గుర్తించినట్లుగా బండి సంజయ్ చెబుతున్నారు. ఈ కంపెనీలో ఓ డైరక్టర్లు గా.. కేటీఆర్‌తోపాటు కల్వకుంట్ల శైలిమ ఉన్నారు. కేటీఆర్ తోపాటు ఆయన సతీమణి ఈ కంపెనీలో డైరక్టర్ గా ఉండటంతో.. ఈ లావాదేవీపైనా ఈడీ దృష్టి పెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో కేటీఆర్ .. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.

# ఏందబ్బీ ఈ రచ్చ..!

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబెట్టి వారికి కాకుండా.. బీఆర్ఎస్‌కు చెందిన తన బంధువులకు మద్దతు ఇస్తున్నాడని తుంగతుర్తి ఎమ్మెల్యే మందు సామేలు ఆరోపించారు. బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు చేయకు అని ప్రెస్‌మీట్ పెట్టి మండిపడ్డారు. మదర్ డైరీ ఎన్నికల్లో మా ప్రాంత నాయకులు కొంతమంది బిఆర్ఎస్ పార్టీ తో పొత్తు పెట్టుకుంటున్నారని దానికి బీర్ల ఐలయ్యే కారణమన్నారు. రాజకీయ వ్యభిచారం మానుకోవాలని ఐలయ్యకు మందుల సామేలు హితవు పలికారు. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీ ని బొందపెట్టకు..అని సలహాలిచ్చారు. మదర్ డైరీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసే కుట్ర చేస్తున్నాడని.. ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మందుల సామేలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే నాయకులు, కార్యకర్తలు మీకు సరైన బుద్ధి చెబుతారని.. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేస్తే మంచిదని సలహా ఇచ్చారు. మదర్ డైరీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య వివాదాలు తీవ్రం అయ్యాయి. గత సంవత్సరం మదర్ డైరీ ఎన్నికల్లో డైరీ పైన అవగాహన లేని, పరిపాలనా అనుభవం లేని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్నేహితుడైన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని చైర్మన్ చేయడం వల్ల సంవత్సర కాలంలోనే డైరీకి రూ.11 కోట్లు నష్టం వచ్చిందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పటికీ బీర్ల ఐలయ్య తన అనుచరులకే అవకాశాలు కల్పిస్తున్నారని పార్టీకి మోతే పిచ్చిరెడ్డి అనే నేత రాజీనామా చేశారు. ఆయన భార్య ఇప్పటి వరకూ మదర్ డైరీ డైరక్టర్ గా ఉన్నారు. మదర్ డైరీ డైరెక్టర్‌గా తన భార్యకు అవకాశం కల్పించాలని ఎన్నికల ముందు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు నామినేషన్ వేసిన తర్వాత విరమించుకోవాలని ఒత్తిడి తెచ్చారని పిచ్చిరెడ్డి అంటున్నారు. 24 గంటలలోపు విరమించుకోకుంటే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని షోకాజ్ నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఎలాంటి కారణం లేకుండా షోకాజ్ నోటీసులు అందజేసి అగౌరవ పరిచిన కాంగ్రెస్ పార్టీతో ఇప్పటి నుండి తనకు ఎలాంటి సంబంధం లేదని పిచ్చిరెడ్డి ప్రకటించారు. ఇలా మరికొంత మంది నేతలు కూడా అసంతృప్తితో ఉన్నారు. ఎమ్మెల్యేలు స్థానిక డైరీ పదవుల విషయంలో సరిగ్గా డీల్ చేయకోపవడం, ఎవరి ఆధిపత్యం వారు చూసుకుంటూ ఉండటంతో.. పార్టీకి సమస్యలుగా మారుతున్నాయి.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




సామాజిక-ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఆధారంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బుసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ జీవో చాలా కాలంగా జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేయనుంది. సెప్టెంబరు నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో ఏ విధంగా ముందుకు సాగాలనే విషయంలో ప్రభుత్వం అంతర్గతంగా చర్చలు జపింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అందుబాటులో ఉన్న మంత్రులతో చర్చలు జరిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులను గవర్నర్‌కు పంపినా ఇంతవరకు ఆమోదం పొందకపోవడం వెనక రాజకీయ కారణాలు ఉన్నాయని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే గవర్నర్‌కు పంపిన బిల్లుతో సంబంధం లేకుండా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేలా వెంటనే జీవో జారీ చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. ఆ మేరకు ప్రభుత్వం శుక్రవారం జీవో విడుదల చేసింది.

తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో వాగ్దానం చేసిన ఈ BC కోటా జీవో నెంబర్ 9 విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఈ షెడ్యూల్ విడుదలయ్యే అవకాశంఉందని అధికారులు తెలిపారు. ఈ లోపు అధికారులతోఎస్ఈసీ సమావేశం నిర్వహిస్తారు. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించింది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బీసీ కోటాను 42 శాతానికి పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50శాతం మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42శాతం బీసీ కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50శాతం సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులులో బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం SECకు సిఫార్సు చేస్తుంది. ఎస్ఈసీ ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జడ్పీ చైర్మన్‌లు (31), జడ్పీటీసీలు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపీటీసీలు (5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000o) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42శాతం బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీఓ జారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్ కూడా జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది. అయితే తాజాగా బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ప్రకటించింది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను తమ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీకి పలువురి పేర్లు వినిపించినప్పటికీ... మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు గౌరవాన్నిస్తూ, ఆయన కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని గులాబీ పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీతను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఇక, జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. మాగంటి గోపీనాథ్ జూన్ 8వ తేదీన మరణించగా... అక్కడ ఆరు నెలలలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోకవర్గ ఉప ఎన్నికకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రధాన పార్టీలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీపై ప్రణాళికలు రచిస్తున్నాయి. జూబ్లీహిల్స్ నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తొలిసారి 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి విజయం సాధించగా... రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరారు. ఆ తర్వాత 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో నిలిచి గెలుపొందారు. దీంతో బీఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ బలమైన స్థానంగా ఉంది. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవడం రాజకీయంగా చాలా కీలకం అనే చెప్పాలి. ఈ క్రమంలోనే పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్న బీఆర్ఎస్ అధిష్టానం మాగంటి గోపినాథ్ సునీతను తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఇప్పటికే మాగంటి సునీత, ఆమె ఇద్దరు కూతుళ్లు... ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు.

# ఎన్నికలే ఎజెండా

మొదటి పేజీ తరువాయి

స్పందిస్తూ.. "ఎన్నికలంటే ప్రతిష్టాత్మకంగానే జరుగుతాయి. మనం కూడా అలానే పోరాడాలి. ఏ విషయాన్ని లైట్ తీసుకోవద్దు" అని సూచించారు. అంతేకాదు ఎత్తుకు పై ఎత్తు వేసే విషయంలో మరింత యాక్టివ్‌గా ఉండాలని కూడా ఆయన సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ వేసే ఎత్తులను పసిగట్టాలని తెలిపారు.

**నివేదికలు సిద్ధం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో తాను రెండు మూడు సర్వే సంస్థలతో ప్రజల నాడిని పట్టుకునే ప్రయత్నం చేశానని కేసీఆర్ వివరించారు. ప్రస్తుతం ప్రజల మూడ్ బీఆర్ఎస్ వైపే ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగొచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. నివేదికల సారాంశాన్ని బట్టి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయానికి అత్యంత ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. (గతంలో కాంగ్రెస్ పార్టీ చేయించిన సర్వేల్లో కూడా ఇదే సమాచారం వచ్చినట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.) అయినప్పటికీ అందరూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని కేసీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో తాను రెండు మూడు సర్వే సంస్థలతో ప్రజల నాడిని పట్టుకునే ప్రయత్నం చేశానని కేసీఆర్ వివరించారు. ప్రస్తుతం ప్రజల మూడ్ బీఆర్ఎస్ వైపే ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగొచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. నివేదికల సారాంశాన్ని బట్టి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయానికి అత్యంత ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. (గతంలో కాంగ్రెస్ పార్టీ చేయించిన సర్వేల్లో కూడా ఇదే సమాచారం వచ్చినట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.) అయినప్పటికీ అందరూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని కేసీఆర్ సూచించారు.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన కుండపోత వర్షం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



భారీ వర్షం ధాటికి ప్రధాన రహదారులు అన్నీ నీటమునిగాయి. అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్‌లో వర్షం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్టలో భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్, ఎల్బీనగర్‌లోనూ వర్షం కురిసింది. దిల్‌సుఖ్‌నగర్, ఖైరతాబాద్, నాంపల్లిలో వర్షం కురిసింది.

**హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం**

ఇదిలా ఉంటే గురువారం రాత్రి హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. గురువారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, సికింద్రాబాద్, ఎల్బీనగర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోఠి, మొజంజాహీ మార్కెట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కుమరాం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం,వరంగల్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలర్ట్‌గా ఉండి..ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించి, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందుగానే ట్రాఫిక్‌ను నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని...విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ, విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆదేశించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
27.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily





# ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

**వలిగొండ, విశాలభారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కొమ్మగాని కలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, ఆమె చికిత్స ఖర్చుల కోసం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, ఎమ్మెల్యే 2 లక్షల 70 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, మచ్చగిరిగుట్ట డైరెక్టర్ ఈతప రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి, రాచమల్ల శంకరయ్య, ఇంజమూరి రమేష్, పోలేపల్లి నరసింహ, రాగిరు మల్లేష్ గౌడ్, కొమ్మగాని ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుంది. సాధారణ ప్రజలకు వైద్యం భారంగా మారకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలబడటమే కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది కొనియాడారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎస్సైకి ఆహ్వానం



**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీశ్రీ శివరామ ఆలయములో జరుగుతున్న దసరా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శుక్రవారం మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ను ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం కలిసి సాధారణంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసి శాలువాతో సన్మానించి శివశక్తి పీఠం జ్ఞాపికను అందజేశారు..ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, అర్చకులు శ్రీరామోజు మహేష్ బొల్లోజు శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన ధ్యేయంగా వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ







**కూకట్ పల్లి, విశాలభారతి:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో స్థాపితమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ, తమ మొదటి వార్షికోత్సవాన్ని జీడిమెట్లలో నిర్వహించింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కె. రామారావు, ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, డిపాజిట్ దారులు, రుణగ్రహీతలు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు మూడు శాఖల ద్వారా 10 కోట్ల రూపాయల సేవలు అందించామని, సుమారు 3,000 కుటుంబాలకు మద్దతు కల్పించామని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసి సేవల విస్తరణ లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగేశ్వరరావు మాటాడుతూ..వ్యాపారులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అందిస్తు న్నామన్నారు. డిపాజిట్లు, లోన్లతో పాటు మెడికల్ క్యాంపులు, రుణగ్రహీతల కోసం ఇన్సూరెన్స్ పథకాలు ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రామకృష్ణ, వి.వి. రమణ రావు, డా. శ్రీని వాస్, డా. ఉమా గౌరీ, డా. మల్లికార్జునరావు గార్లను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవ్ సేవా ట్రస్ట్ కొంపల్లి ప్రతినిధులు హాజరై, నిర్వాహకులను సన్మానించారు.



# అమ్మవారి పూజల్లో బిజెపి నేతలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా సీతాఫల్మండి డివిజన్ మధురానగర్ కాలనీ బంగారు మైసమ్మ ఆలయానికి బీజేపీ మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పారిశ్రామికవేత్త సత్యనారాయణ , ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి దయవల్ల ప్రజలందరూ సుఖశాంతులతో సకల సౌకర్యాలతో చల్లగా ఉండాలని బంగారు మైసమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు ముదిరాజ్, ప్రకాష్ గౌడ్, కన్నాభిరామ్, శ్రీధర్ రావు, కొమురన్న, రాజు సాగర్, కొమరన్న, సత్యనారాయణ, శ్రీనివాస రావు, రాజేష్, మామిడి నాగేష్, ఈఎల్ ప్రతాప్ కుమార్ ముదిరాజ్, శోభ రాణి, కరుణ, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు బాల్ రెడ్డి, ప్రకాష్, ధన్ శేఖర్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్నదానం కార్యక్రమంలో నిర్వహించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

**మణుగూరు, విశాలభారతి:**



మణుగూరు పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక ఐక్యవేదిక సభ్యులు, రజక సంఘ సోదరులు భారీగా తరలివచ్చి ఐలమ్మ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు బైకు ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ నుండి ప్రారంభమైన ఈ బైకు ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా, బస్టాండ్ మీదుగా, బొంబాయి సెంటర్ చేరుకుని మళ్లీ హనుమాన్ టెంపుల్ వద్ద ఐలమ్మ తల్లి విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీ సమయంలో "ఐలమ్మ తల్లి జయహో", "రజకుల గర్వకారణం చాకలి ఐలమ్మ" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పున్నం బిక్షపతి మాట్లాడుతూ – "చాకలి ఐలమ్మ తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే కాక, దేశ చరిత్రలో కూడా ప్రత్యేక స్థానం సంపాదించుకున్న స్ఫూర్తిదాయక మహిళ. భూస్వాముల అన్యాయానికి భయపడకుండా ఎదురొడ్డి, రైతాంగ పోరాటంలో త్యాగం చేసిన ఆమె ధైర్యసాహసం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఐలమ్మ తల్లి చూపిన మార్గంలోనే నేటి తరం ముందుకు సాగాలి. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమే" అని పేర్కొన్నారు.రజక సంఘ నాయకులు మాట్లాడుతూ – "ఐలమ్మ తల్లి పోరాట చరిత్రను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. రజకుల సమాజానికి, కూలీల వర్గానికి ఐలమ్మ తల్లి గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, యువత, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐకమత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు అక్కినపల్లి సత్యనారాయణ ముజాకర్ వీరయ్య, దుగ్గి బ్రహ్మ తేజ, పొడుపుగంటి సాంబ, పొన్నం కనకయ్య, రాపర్తి సూర్య రిపోర్టర్ ,కృష్ణ చాపల మార్కెట్ యూత్ మరియు అశోక్ నగర్ యూత్ రాజీవ్ గాంధీ యూత్ పివి కాలనీ మరియు యూత్ సభ్యులు, పెద్దలు రజక కుటుంబ సభ్యులు ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

పార్సిగుట్ట అశోక సేవా సంఘం లో జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్మగాని బాలకృష్ణ వారి బృందం గత 30 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న దుర్గామత మండపం వద్ద బీజేపీ నాయకులు మేకల హర్షకిరణ్ కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేయించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ నాయకులు శ్యాంసుందర్ గౌడ్ , కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ప్రకాష్ గౌడ్, పెద్ది రవీందర్,కన్నాభిరామ్ , హన్మంత్ ముదిరాజ్, శ్రీధర్, ఓములు, కృష్ణమూర్తు,వేణు,శ్యామ్ ముదిరాజ్,రాజకుమార్ నేత, రాజేష్ ముదిరాజ్, వనమాల శ్రీనివాస్,రాజు యాదవ్, నాగారాణి, శోభ ,యాదమ్మ, జ్యోష్ణ, మమత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి సభ

**తిరుమలగిరి, విశాలభారతి:**

శుక్రవారం రోజు తిరుమలగిరి ఎక్స్ రోడ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాన్ని మండల రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న ఉపాధ్యక్షులు ఓడపల్లి సోమనసయ్య ప్రధాన కార్యదర్శి పులిమామిడి వెంకన్న కోశాధికారి పోరెళ్ల వెంకన్న,గౌరవాధ్యక్షులు అమరగంటి నరసయ్య, పులిమామిడి మల్లయ్య, పులిమామిడి యాకయ్య, పోరెళ్ల లక్ష్మయ్య,పులిమామిడి బిక్షం, నలుగురి రమేష్, అమన గంటి యాదగిరి, పులిమామిడి నరేష్, అమనగంటి కృష్ణా, అమనగంటి బలరాం,పులిమామిడి యాకయ్య, వడ్లకొండ గంగాధర్,అమనగంటి సత్యం,పులిమామిడి, పులిమామిడి మహేష్, పరశురాములు, పాల్గొనగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు నరేష్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**మునుగోడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు బాతరాజు సత్తయ్య మండల ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు రేవెల్లి సాయిలు, రేవెల్లి సైదులు,పగిళ్ల ఎల్లయ్య, కొరటికల్లు యాదయ్య, వట్టికోటి నర్సింహ్మా , భీమనపల్లి స్వామి, పగిళ్ల యాదయ్య, వట్టికోటి లింగయ్య, కట్టేకుంట్ల నవీన్ , రేవెల్లి గణేష్ , మరియు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం ఎదురుచూసిన స్వప్నం సాకారం

### అదం సంతోష్

**సికింద్రాబాద్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకంలో భాగంగా సికింద్రాబాద్ సీతాఫల్ మండి లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ గృహాల పట్టాలు ఇప్పించడంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి అదం సంతోష్ కుమార్ ను లబ్ధిదారులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రగా సుభాష్ చంద్రబోస్ నగర్ లోని డబల్ బెడ్ రూమ్ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించడం నా జీవితంలో ఒక గొప్ప అదృష్టం. ప్రతి కుటుంబం గృహంలో అడుగుపెట్టినప్పుడు వారి కళ్లలో కనిపించిన ఆ ఆనందం, ఆ తృప్తి నా హృదయాన్ని హత్తుకుంది. ఈ సంతోషాన్ని ప్రత్యక్షంగా చూడటం, వారి ముఖాల్లో వెలిసిన నవ్వును అనుభవించడం నా ప్రజా సేవా ప్రస్థానంలో మరచిపోలేని అద్భుత క్షణం. ఇంత హృదయపూర్వక ప్రేమను, అపూర్వ రీతిలో ఇచ్చిన ఘన సన్మానం నా జీవితంలో ఒక గొప్ప అనుభూతి,మా ప్రాంత ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు అంకితభావంతో పనిచేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను అని సంతోష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అభిషేక్, అనిల్ కుమార్, రవి చంద్ర కుమార్, బ్రహ్మాజీ, జలేందర్ రెడ్డి, అమర్నాథ్ గౌడ్, శిల్పచారి, గంట రాజు, కిషోర్ యాదవ్, లబ్ధిదారులు బ్యాంకు రమేష్, ఐసాక్, రాజు, షీలా, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



### పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ

### సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్

**చౌటుప్పల్, విశాలభారతి:** ధీరత్వానికి,తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, జంగయ్య,నర్సింహా, బాలకృష్ణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో యూసీడి సెక్షన్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అత్తాపూర్, మైలార్దేవ్ పల్లి కార్పొరేటర్లు సంగీత, శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహిళలు తీసుకువచ్చిన బతుకమ్మలలో ఉత్తమ బతుకమ్మ లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని తెలిపారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన డిపిఓ, ఆర్ పి సభ్యులకు, మహిళా సంఘం అధ్యక్షులకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్జిఓ సదాలక్ష్మి, యూసి డి స్వాతి, విజయేందర్, రేణుక, విజయలక్ష్మి,విజయ్ కుమార్, విజయ్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**తిరుమలగిరి, విశాలభారతి:**



తిరుమలగిరి మండల కేంద్రంలోని తొండ గ్రామంలో శుక్రవారం నాడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను గ్రామ రజక సంఘం నాయకులుbఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి గ్రామ రజకులు పోరెల్ల వెంకన్న, వాడపల్లి రాజు, వడపల్లి అశోక్, పోరెల సువర్ణ, సోమలక్ష్మి, వెంకటమ్మ, గ్రామ ప్రజలు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
27.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# మార్పే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ సేవలు

తొర్రూరు, విశాలభారతి:

జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ బరిగెల నారాయణ అన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. చివరి రోజు విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చెత్తాచెదారం,వ్యర్థాలను తొలగించారు. ముగింపు సందర్భంగా బతుకమ్మలను పేర్చి వేడుకలు నిర్వహించారు. మహిళా అధ్యాపకులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు జరిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ మాట్లాడారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్ కుమార్, అధ్యాపకులు సువర్ణ,ఉప్పలయ్య, అన్నపూర్ణ, శివరామకృష్ణ, రాజేష్, మహేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



దేవరుప్పుల, విశాలభారతి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మను చుట్టూ ఆడపడుచులు, సిబ్బంది పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించే ఆడపడుచుల ఆరాధన పండుగ అని అందరూ అభిప్రాయపడ్డారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంతా కలిసి సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడుతూ పండుగ సందడి చేశారు.

# చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### మాజీకార్పొరేటర్ స్వరూప గౌడ్

సికింద్రాబాద్, విశాలభారతి:



తెలంగాణ రైతు సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారాసిగూడ పుల్లయ్య బాయి బస్తిలో డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్ అధ్యక్షతన స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ పాల్గొని మాట్లాడుతూ..... నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిలబడి, ఆ దారుణ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని చాకలి ఐలమ్మ పోరాటం వల్ల, బడుగు బలహీన వర్గాలు మహిళలలో ఆత్మ విశ్వాసం పెరిగిందని వారు నిజాం బానిస శృంఖలలను తొలగించేందుకు గొప్ప ధైర్యాన్ని ప్రదర్శించారని మహిళలు సాకలి ఐలమ్మ ధైర్యసహసాలను పూర్తిగా తీసుకోవాలని స్వరూప గౌడ్ తెలిపారు. చాకలి ఐలమ్మ గొప్ప పోరాట చరిత్రను గత పాలకులు బాధ్యతలేని విధంగా దాచిపెట్టడానికి ప్రయత్నించారు. వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలబెట్టకపోవడం అనేది అసూయతో, స్వార్థంతో వ్యవహరించే పాలకుల దుశ్చర్య ఇది. పెత్తందారి పెట్టుబడి దారితనం, బూర్జువా మనస్తత్వంతో ఉన్న ప్రభుత్వాలు తరచుగా ఇలాగే చరిత్రను మరచిపోతాయని స్వరూప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం సభ్యులు బాలయ్య, నారాయణ, కిషన్, కృష్ణ, బిజెపి నాయకులు దత్తు, సారధి,సాగర్, వెంకటేష్ యాదవ్, నీలేష్,ఆగుల శీను, జయంత్,రవీందర్ గౌడ్, సత్యనారాయణ, కృష్ణ మాదిగ, మల్లేష్, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, భరత్,రమణి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పై నమ్మకం వమ్ము చేయను

### అంబాల నరేందర్ గౌడ్

వలిగొండ, విశాలభారతి:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జాలుకాలువ గ్రామంలో శుక్రవారం రోజు వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షునిగా అంబాల నరేందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అంబాల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ – "నాపై నమ్మకంతో గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ బలపడి గ్రామ ప్రజల అభివృద్ధి దిశగా కృషి చేస్తాను. నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయను" అని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులు సామ సుమన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నాగరాజు, యూత్ ఉపాధ్యక్షుడు అంబాల లింగస్వామి, కార్యదర్శి కడిగే వెంకటేశం, కోశాధికారి అసేన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి ఐలమ్మ జీవితం

### బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్...

సికింద్రాబాద్, విశాలభారతి:



భూమికోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేసిందని, నిజాం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రజక సెల్ అధ్యక్షులు మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఐలమ్మ130 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... కౌలుకు తీసుకొని తాను పండించిన పంటను దేశముఖ్ రేపాక రామ్ చంద్రరెడ్డి తన అనుచరులతో ధాన్యాన్ని దొంగతనంగా తరలించుకొని పోవడానికి ప్రయత్నించగా వారిని ఎదిరించి తరిమి కొట్టిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. బాంచన్ కాల్మొక్త అన్న బానిస బ్రతుకుల నుండి బడుగులను విముక్తి చేసిన వీరవనిత ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఐలమ్మ జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలని హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏదైనా జిల్లాకు ఐలమ్మ పేరును నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,బుర్ర నరసయ్య గౌడ్, సురేందర్ యాదవ్,కిరణ్ గౌడ్, కరణ్, శైలేందర్, శ్రీనివాస్. నర్సింగ్, చందు, సంజయ్, గనాటే సంపత్,హైమా రెడ్డి,ప్రసన్న లక్ష్మీ, ప్రసన్న ,ప్రియా, కావ్య, కిరణ్మయి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని సందర్శించిన మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

రాజేంద్రనగర్, విశాలభారతి :

మధ్యప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ రాజేంద్ర శుక్ల కుటుంబంతో కలిసి శంషాబాద్ మండలం లోని జీవ క్యాంపస్ సందర్శించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనాలను తీసుకొని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని సందర్శించారు. శుక్రవారం అక్కడ జరిగిన సుదర్శన నారసింహ హవన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కుంభ ప్రోక్షణ తీర్థ గోష్టి ప్రసాద గోష్టి తో ముగించుకొని స్వామి వారి మంగళా శాసనాలు తీసుకొని ఇక్కడి నుంచి వెళ్లిపోయారు.




# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

తొర్రూరు, విశాలభారతి:

రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్వో శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలువాలని కోరారు. రక్తహీనతతో బాధపడే చిన్నారులు, మహిళలకు దాతలు అందించే రక్తం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నందన దేవి,వైద్యులు మీరాజ్, ప్రియాంక, మానస, డాక్టర్ కిరణ్ కుమార్, సిహెచ్ఓ విద్యాసాగర్,డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ జిలుకర రమేష్, సిబ్బంది అరుణ ,ఝాన్సీ, రాణి, హేమలత, పద్మావతి, సుగుణ భాస్కర్,రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, విశాలభారతి:



మున్సిపాలిటీ పరిధిలొని స్థానిక హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు వద్ద స్థానిక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా అమ్మవారి వద్ద ఘనంగా పూజ చేసి,తదనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని,అమ్మవారికి ఘనంగా పూజ నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో ఇంత పెద్దగా అమ్మవారు ఉత్సవాలు చేయడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న అని తెలిపారు. అన్నదాతలను కాంశెట్టి భాస్కర్ శైలజ దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు సూరి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,నరసింహ గౌడ్,మగదాల రమేష్,కాసోజు గోవర్ధన చారి,భీమిలి మోహన్ రెడ్డి,గుర్రం వెంకటేశం,హనుమాన్ యూత్ అధ్యక్షులు కడప అమర్,కాసోజు మధు, శ్యామల, సత్యనారాయణ,ఉడుత శ్రీశైలం,శ్రీకాంత్ సోను నాయక్,వరుసు రాజు లింగాచారి ,ఎల్లయ్య,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,పాపిరెడ్డి మరియు విగ్రహ దాతలు కాసోజు హరిత శివ కుమార్ చారి మహిళా భక్తులు మేఘన,ఇందిరా,మంగ,వాణి,నవ్య హరిత,పబ్బు ధనమ్మ,లిల్లీ తదితరులు పాల్గొన్నారు.




## పంచ లోహాలతో కూడిన ఐలమ్మ ప్రతిమ బహుకరణ

అబిడ్స్, విశాలభారతి:

కోటి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ 130వ" జయంతి సందర్భంగా పంచ లోహ ప్రతిమను చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సూర్య ధనంజయ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగిళ్ల శంకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తికై, బానిసత్వానికి వ్యతిరేకంగా భూస్వామ్య, పెత్తందారులపై పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ పేరును కోటి ఉమెన్స్ కాలేజీకి పెట్టడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ శ్రామిక వర్గాల నుంచి వచ్చిన సాకలి ఐలమ్మ సమానత్వం కై దోపిడీ పీడనలకై చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు దానికి నిదర్శనం ఈ వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ సూర్య ధనంజయ్, కవి రచయిత సుద్దాల అశోక్ తేజ,చాకలి ఐలమ్మ సంఘం కోఆర్డినేటర్లు ఐతరాజు లక్ష్మణ్, కోలుకులపల్లి రాధిక, పగిళ్ల సందీప్,రచయిత మామిండ్ల రమేష్ రాజా,నాగిళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరి, విశాలభారతి:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాల ను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు, కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని దుర్గమాతను వేడుకున్నారు. ప్రతీ ఒక్కరిపై అమ్మవారి కరుణ, కృపా ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్,సంకేపల్లి నరోత్తం రెడ్డి, ధూపటి రవీందర్ ,యాకుబ్ నాయక్, కందుకూరి ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలు వలసవాదులు కాదు, మూలవాసులమే"

### బంచరాయితండలో పోస్టర్ ఆవిష్కరణ

### 28న మానుకోటలో జాతి ఐక్యతకు వేదికగా లంబాడీల మహాసభ

### పేదరికం, వెనుకబాటుతనంపై ప్రభుత్వ దృష్టి ఆకర్షించే ర్యాలీ

మహబూబాబాద్, విశాలభారతి:



మానుకోట జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను విజయవంతం చేయాలని బంచరాయితండ గ్రామస్థులు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. లంబాడీ రిజర్వేషన్ రక్షణ సమితి ఆధ్వర్యంలో జరగబోయే ఈ మహాసభలో వేలాది మంది లంబాడీ సోదరులు తండోపతండాలుగా తరలి వచ్చేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. శుక్రవారం బంచరాయితండలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – "లంబాడీలైన మనం వలసవాదులు కాదు, ఈ నేల మూలవాసులమే. స్వాతంత్ర్యం రాకముందే ఎస్టీలుగా గుర్తింపు పొందిన జాతి మది. కానీ కొన్ని స్వార్థపర శక్తులు విభజన కలిగించేందుకు దుష్ప్రచారాలు చేస్తున్నారు. వాటిని తిప్పికొట్టేందుకు ఈ ర్యాలీ వేదిక అవుతుంది" అని స్పష్టం చేశారు. ఈ సభలో విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, కళాకారులు, సాధు సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొంటారని తెలిపారు. జాతి వెనుకబాటుతనం, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే చారిత్రాత్మక ర్యాలీగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. "28వ తేదీన మానుకోటలో జరిగే ఆత్మగౌరవ ర్యాలీకి ప్రతి లంబాడీ సోదరుడు హాజరై జాతి ఐక్యతను చాటాలి" అని గ్రామ ప్రజలు పిలుపునిచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
27.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తులు

**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 5వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు 90 వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. రద్దీ కొనసాగడంతో పాటు వేలాదిమంది క్యూలైన్‌లో వేచి ఉండడంతో అర్ధరాత్రి 12.30 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతిచ్చామని చెప్పారు. అనుకున్నదానికంటే అధికంగా రద్దీ ఉందని, భక్తులు సంతోషంగా క్యూ లైన్లలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. వీఐపీలు వచ్చే క్రమంలో సామాన్య భక్తులు కొంత ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని ఈవో వ్యాఖ్యానించారు. వీఐపీలకు కేటాయించిన సమయంలో వారిని ఆలయ సిబ్బంది తీసుకెళ్లి దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు. సమయం దాటాక వచ్చే వీఐపీలు బంగారు వాకిలి నుంచే దర్శనం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న సమస్యలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు.



## వన్‌టర్ఫ్ క్రీడా వేదిక ప్రారంభోత్సవంలో పాల్గొన్న బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మంచిరేవుల గ్రామంలో వన్‌టర్ఫ్ క్రీడా వేదిక ప్రారంభోత్సవంలో అనుముల కొండల్ రెడ్డి ముఖ్యఅతిథిగా మరియు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరియు ముంగి జైపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ ప్రత్యేక అతిథులు గా పాల్గొన్నారు. క్రీడా వేదిక ప్రారంభోత్సవం లో బాడ్మింటన్ ఆడి, ఫిట్ బాడీ ఫ్రెష్ మైండ్ అనే స్ఫూర్తిని అందించారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి అని పిలుపునిచ్చారు. ఆధునిక క్రీడా వేదికను ఏర్పాటు చేసిన వన్‌టర్ఫ్ టీమ్ కు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్ నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మన్, శ్రీ పాపిరెడ్డి మాజీ మంచిరేవుల మాజీ సర్పంచ్, కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

### తెలంగాణలో ఆడపడుచుల సంబురాల పండుగ బతుకమ్మ

**మహబూబాబాద్, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచుల సంబరాల అతి పెద్ద పండుగ అని శ్రీ చైతన్య ఒకేషనల్ కళాశాల చైర్మన్ చల్లగాలి మోజెస్ అన్నారు. మహబూ బాబాద్ లోని స్థానిక కళాశాలలో ఆరవ రోజు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సం దర్భంగా కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ ఇను పనూరి పుల్లారావు. మాట్లాడుతూ తీరక్క పువ్వు లతో బతుకమ్మలను పేర్చి ఒకచోట ఉంచి ఆట పాటలతో కోలాటాలు వేస్తూ తొమ్మిది రోజులు ఆనందంగా గడిపే అతిపెద్ద పండుగ బతుకమ్మ అ ని పేర్కొన్నారు. కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులతో బతుకమ్మలను పేర్చి భవిష్యత్ తరాల కు పండుగ విశిష్టతను కృషి చేస్తున్నట్టు తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వైస్ ప్రిన్సిపల్ తిరుమలేష్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, సురేందర్, కళావతి, ప్రసాద్ విద్యార్థులలో పాల్గొన్నారు.



## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, విశాలభారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.14,13,000 వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు ఆర్వో వాటర్ ప్లాంట్‌లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "టేకుల సోమ వారం గ్రామ అభివృద్ధిలో దివిస్ సంస్థ విశేష పాత్ర పోషిస్తోంది. వలిగొండ మండలంలోనే ఇప్పటివరకు 25 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం. ఈ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. స్వచ్ఛమైన తాగునీరు తాగి ఆరోగ్యవంతులుగా ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుల సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ చేగురి బిక్షపతి, చేగురి మల్లేశం, రేఖల ప్రభాకర్, కసుబు శ్రీని వాస్ రావు, పడమటి గణేష్ రెడ్డి, మాజీ ఎం పీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, కుంభం విద్యా సాగర్ రెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్, ఐట పాముల రవీంద్ర, గుర్రం లక్ష్మారెడ్డి, బద్దం సంజీ వరెడ్డి తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శివ మేన్స్ వేర్ షాపును ప్రారంభించిన ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్

**మునుగోడు, విశాలభారతి:**



మునుగోడు పట్టణ కేంద్రంలో కొత్తగా శివ మెన్స్ వేర్ ప్రారంభించారు. ఈ మెన్స్ వేర్ ను ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్, మునుగోటి శివ, ఆయన అమ్మగారు మంగమ్మ చేతుల మీదుగా ప్రారం భించారు. కొత్తగా ప్రారంభమైన షాపులో ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ మునుగోడు పట్టణం లోని యువకులకు, సన్నిహితులకు కొత్త దుస్తులను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ అశోక్, శంకర్, బండమీది కిరణ్ కుమార్, గంజి సునీల్, జంపాల సాయి కిరణ్, ఆడెపు పరశురాం, వనం స్వామి, నరేష్, తానేష్, ఎండి నవీద్, వంశీ, నవీన్, తదితరులు, పాల్గొన్నారు.

## విజయ డైరీ ప్రభుత్వ స్కూలును కాపాడండి.

### డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి కి వినతి.

### ప్రభుత్వ బడిని కాపాడుతానంటు హామీ.

**సికింద్రాబాద్, విశాలభారతి:**



విజయ్ డైరీ క్వార్టర్స్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, విజయ్ డైరీ యాజమాన్యం ఈ పాఠశాలను తరలించాల్సిందిగా స్కూల్ యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామం నేపథ్యంలో స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సిపిఐ, సిఆర్పిఎఫ్ స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు కలిసి నగర డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి ని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి ని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ డైరీ క్వార్టర్స్‌లోని ఈ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ దశాబ్దాలుగా స్థానిక పేద ప్రజల పిల్లలకు విద్యను అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఈ పాఠశాలను ఒకవేళ తరలిస్తే, వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే స్థోమత లేనందున అనేక చిన్నారులు చదువు మానేసి చైల్డ్ లేబర్ వైపు వెళ్లే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను,బడులను బలోపేతం చేయడం, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తప్పకుండా విజయ డైరీ స్కూల్ ను అక్కడి నుంచి తరలించకుండా, మరియు స్కూల్ కి శాశ్వత భవనం ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, పవన్ రాజ్, ప్రభాకర్, నాయకులు కాంపల్లి శ్రీనివాస్, కొమురెల్లి బాబు, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, శ్రీహరి ,గౌస్ దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ పెంటయ్యను పరామర్శించిన దండెం రాంరెడ్డి



### వైద్య ఖర్చులకు రూ.5,000 ఆర్థిక సహాయం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన యాచారం ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కాలే పెంటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం ఇబ్రహీంపట్నం లోని లిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ శ్రీ దండెం రాంరెడ్డి గారు సోమవారం హాస్పిటల్‌కి వెళ్లి పెంటయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పెంటయ్య ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అంతేకాకుండా వైద్య ఖర్చులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ముందుముందు కూడా అవసరమైన సహాయం అందిస్తానని రాంరెడ్డి భరోసా ఇచ్చారు.

## దోపిడీ, పీడనకు ప్రతీకార చిహ్నం ఐలమ్మ



**వలిగొండ, విశాలభారతి:**

దొరల దోపిడీ, పటేల్-పట్వారి అరాచకాలు, నైజాం రజాకార్ దౌర్జన్యాలకు ఎదిరి రైతాంగ పోరాటంలో వీరనారి చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర పోషించారని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ 130వ జయంతి పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కిష్టాపురం గ్రామంలో జన్మించిన ఐలమ్మ చిన్ననాటి నుంచే దోపిడీ, వెట్టి చాకిరి వ్యతిరేక పోరాటంలో ప్రజలకు చైతన్యం కల్పించిందని, ఆంధ్ర మహాసభలో చేరి నరహంతకుడు విసునూరు రేపాక రామచంద్రారెడ్డి అరాచకాలకు ఎదురొడ్డి రైతులకు స్ఫూర్తినిచ్చిందని, భూమి-భుక్తి కోసం, మహిళల గౌరవం కోసం కమ్యూనిస్టు పార్టీ జెండా కింద పోరాడిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మెరుగు వెంకటేశం, కల్లూరి రామచంద్రర్, రాదారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, నారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు , విశాలభారతి :**

మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 5. వ రోజు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని దుర్గమాతను వేడుకున్నారు. ప్రతి ఒక్కరిపై అమ్మవారి కరుణ, కృపా ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు నల్లగొండ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి జిల్లా నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నల్లగొండ జనరల్ సెక్రెటరీ జాలమణి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాల వెంకన్న బూడిద లింగయ్య జక్కల శ్రీను ఎండి అన్వర్ పందుల భాస్కర్ పండ్ల బండి సైదులు బోయపర్తి ప్రసాద్ అనంత సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ వీరనారి సాకలి అయిలమ్మ జయంతి వేడుకలు

**వలిగొండ, విశాలభారతి:**

తెలంగాణ గౌరవం, గిరిజన గర్వకారణం, రైతు కూలీల పోరాట పథిక, వీర వనిత సాకలి అయిలమ్మ 130వ జయంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా సాకలి అయిలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సాకలి అయిలమ్మ పోరాటం ఒక మైలురాయి. భూస్వాముల దోపిడీకి, వెట్టి చాకిరి పీడనకు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదిరించి, సమాన హక్కుల కోసం తలొగ్గని తీరుతో ఆమె నేటికీ స్ఫూర్తిదాయకం. నేటి తరానికి నిజమైన ఆదర్శం అయిలమ్మే. సమాజంలో ప్రతి ఒక్కరి హక్కు కాపాడే తపన ఉండాలన్న సందేశం ఆమె పోరాటం ఇస్తుంది" అని అన్నారు.

## నూతన డిజిపిగా శివధర్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.